సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం
e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 05 అక్టోబర్ 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 231

తిరుమలలో నేడు



పల్లకీ ఉత్సవం & తిరుచ్చి ఉత్సవం

ఇంద్రకీలాద్రిపై నేడు



శ్రీ రాజరాజేశ్వరి దేవి


## సింహపురి తులసీవనంలో...
# గంజాయిమొక్క కాకాణి!



- మహనీయులు పుట్టిన గడ్డపై అవినీతి వటవృక్షం!
- అక్రమసంపాదనలో అచ్చొచ్చిన రాయల్ ప్యాలెస్ పేరుతో ఇల్లు
- దేశచరిత్రలో కోర్టునుంచి పత్రాలు కొట్టేసిన తొలి క్రిమినల్ నేత
- ఫోర్జరీ పత్రాలతో రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు ఆరోపణలు
- నకిలీమద్యంతో అమాయకుల ప్రాణాలు బలిగొన్న నరహంతకుడు
- మూడేళ్లలో కొండలు, గుట్టలన్నీ మాయంచేసి కోట్లలో ఆర్జన 4



# మహాపురుషుడి మైలురాళ్లు



## తిరుమల ఆధునీకరణ

తిరుమలలో కంప్యూటరైజ్డ్
రిజిస్ట్రేషన్ విధానాన్ని
ప్రవేశపెట్టిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## రెసిడెన్షియల్ పాఠశాలలు

మెరుగైన విద్యను బీసీ, ఎస్సీ,
ఎస్టీ విద్యార్థులకు అందించటం
కోసం రెసిడెన్షియల్
పాఠశాలలను 68 నుంచి
392కి పెంచారు
మన చంద్రన్న


- టి.డి. జనార్ధన్




# బీసీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?

తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : సంచార జాతుల పిల్లలకు ప్రత్యేక గురుకుల పాఠశాలలు

**107** 98% హామీల అమలు అంటే ఇదేనా?




**నేడు**

## మూడున్నరేళ్లలో ఒక్కటీ కట్టలేదు

## మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# గంజాయిమొక్క కాకాణి!

(4వ పేజీ తరువాయి)

యను జూన్‌లో కోర్టు చేపట్టే అవకాశం ఉంది. ఇదే కేసును మూడు నెలల క్రితం ప్రభుత్వమే ఉపసంహరించుకునేలా పిటీషన్ దాఖలుచేశారు. అలా ఉపసంహరించుకోవడం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని తెల్చి కోర్టు నిరాకరించింది.

## కోర్టులో పత్రాలు మాయం చేసిన ఘనుడు

ఈ కేసు జూన్ నుంచి హియరింగ్ ప్రారంభమ వడం తప్పదన్న పరిస్థితుల్లో కోర్టులో ఫైళ్లే లేకుండా చేసేందుకే భారీ కుట్రచేశారు. ప్రస్తుతం జరిగిన కోర్టు లో మూడు బీరువాలు ఉండగా, కేవలం కాకాణి కేసుకు సంబంధించిన ఫైళ్లు ఉన్నబీరువాని మాత్రమే దొంగలు పగులగొట్టి కాకాణి కేసుపత్రాలు, ఇతర ఆధారాలను పట్టుకెళ్లారు. బీరువాలో కాకాణి కేసుకు సంబంధించిన ఫైళ్లు పెట్టిన బ్యాగుతో పాటు, అప్పట్లో ముద్దాయిల మధ్య జరిగిన సంభాషణలు, మెసేజ్‌లు, కాల్ డేటాకు సంబంధించి పోలీసులు సీజ్‌చేసిన ఫోన్లు,నకి లీ పత్రాలు తయారుచేసిన స్టూడియోలో తీసినవీడియో క్లిప్పింగులతో కూడిన ల్యాప్ టాప్‌ను అపహరించారు. దుండగులు కాలువలో పారేసిన పత్రాల్లో ఏ2 చిరంజీ వి అలియాస్ మణిమోహన్‌కు సంబంధించిన పాస్ పోర్టు దొరికింది.పక్కా సాక్ష్యాలు, ఆధారాలతో కూడిన కేసులో శిక్షతప్పదని భావించి మంత్రి అయిన మూడో రోజే ఏకంగా కోర్టులోనే ఫైళ్లు, సాక్ష్యాధారాలను దొం గతనం చేశారు. ఇప్పటి వరకు దొంగతనాలు జరిగితే కేసుల కోసం బాధితులు కోర్టులకు వెళ్లేశారు. ఇప్పుడు కోర్టులోనే దొంగతనం జరిగిందని న్యాయమూర్తులే పోలీసులకు ఫిర్యాదు చేయించాల్సిన పరిస్థితి వచ్చిం ది. ఒక క్రిమినల్ కేసులో ముద్దాయి కోర్టులో ఉన్న ఫైళ్లను దొంగలించడం దేశచరిత్రలోనే ఇదే తొలిసారి.

## కృష్ణపట్నం పోర్టులో అక్రమ వసూళ్లు!

క్రిష్ణపట్నం పోర్టుకు నిత్యం వేలాది లారీలు రాక పోకలు సాగిస్తుంటాయి. పోర్టు రోడ్డులో ప్రత్యేక టోల్ ఏర్పాటు చేసి ఈ లారీల వద్ద వెయ్యి, రూ.1500 వం తున బలవంతంగా వసూలు చేస్తున్నారు. ప్రారంభం లో కొందరు ట్రాన్స్ పోర్టర్లు తిరగబడటంతో పోలీసు లతో వారిని బెదిరించడం, వాహనాలను సీజ్ చేయ డం వంటిపనులతో లొంగదీసుకున్నారు. అటు పోర్టు, ఇటు పామాయిల్ ఫ్యాక్టరీలకు వచ్చే లారీల నుంచి టోల్ వసూలు చేసి ఏ రోజుకారోజు కలెక్షన్ తన ఇంటికి చేరేలా ఏర్పాట్లు చేసుకున్నారు. వైసిపి అధికారంలోకి రాగానే గోవర్ధన్‌రెడ్డి లోపలమనిషి బయటకు వచ్చాడు. విరువూరు రీచ్ నుంచి కోట్ల రూపాయల విలువైన ఇసుకను రాష్ట్ర సరిహద్దులు దాటించి భారీగా సంపాదించారు. ఈరోజు రాష్ట్రమంతా ఇసుక రీచ్‌లను జేపీ వెంచర్స్ సంస్థ నిర్వహిస్తున్నా విరువూరు రీచ్ నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అక్రమ రవాణా మాత్రం కొనసాగుతూనే ఉంది. అక్రమ సం పాదనకు అలవాటు పడిన గోవర్ధన్‌రెడ్డి రేషన్ బియ్యాన్ని కూడా వదలడం లేదు. తన సొంత మండలం పొదలకూరు పరిధిలోని చెన్నారెడ్డిపల్లి గ్రామాన్ని రేష న్ మాఫియాకు అడ్డాగా మార్చేశారు.పదుల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చినా ఎమ్మెల్యే భయంతో అధికారులు అటువైపు చూసేవారు కాదు. ఇటీవలే వైసీపీ నాయకులే కదుపు మండి రెడ్ హ్యాండెడ్ లారీలను పట్టిం చారు. రాష్ట్రమంతా బెల్టు షాపులను ఏరిపారేశామని సీఎం వైఎస్ జగన్ చెబుతుంటే సర్వేపల్లి నియోజక వర్గ కేంద్రమైన వెంకటాచలం జెడ్పీటీసీ సభ్యుడి నివాసాన్నే ఎమ్మెల్యే బెల్టు షాపుగా మార్చేశారు. ఈ దుకాణంలో విక్రయాలు జరుగుతుండగా సెబ్ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## కొండలు కొల్లగొట్టి కోట్ల ఆర్జన!

ఎమ్మెల్యే స్వగ్రామమైన తోడేరుకు సమీపంలో ఉం డే ప్రభగిరిపట్నం ఎంతో చారిత్రక ప్రాశస్త్యం కలిగిన గ్రామం. ఈ గ్రామంలోని కొండల్లో అత్యంత విలువైన క్వార్ట్ ఖనిజం ఉంది.టీడీపీ హయాంలో అక్కడ మైనిం గ్‌కు అనుమతులు రాగా గ్రామస్తుల అభ్యంతరం నేపథ్యంలో అప్పట్లో తవ్వకాలు జరగనీయలేదు. ఆ సమయంలో ఆ కొండలు ఎక్కి స్టంటులు వేసిన గోవర్ధన్ రెడ్డి అధికారంలోకి రాగానే తన అల్లుడికి ఆ మైనింగ్ ప్రాజెక్టు లో భాగస్వామ్యం పెట్టుకుని కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. వీరి మైనింగ్ దాహానికి ఇప్పటికే రెండు కొండలు రూపుకోల్పోయాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో నాణ్యమైన గ్రావెల్ నిల్వలు అపారంగా ఉన్నాయి. వైసీపీ అధికారంలోకి రాగానే ఆ గ్రావెల్‌పై కన్నేసిన గోవర్ధన్‌రెడ్డి నియోజకవర్గం నలుమూలలా అక్రమ మైని ంగ్‌కు తెరలేపారు. జిల్లాలో జరుగుతున్న మూడో రైల్వే లైను పనులకు, నెల్లూరు చుట్టుపక్కల లేఅవుట్లకు ఈ నియోజకవర్గం నుంచే సరఫరా చేశారు. కసుమూరు, మహ్మదాపురం, చిట్టేపల్లి, వడ్లపూడి తిప్పలతోపాటు వెంకటాచలం మండలంలోని ఈదగాలి,ఇడిమేపల్లి,రామదాసుకండ్రిగ,చెముడుగుంట ప్రాంతాల్లోని విలువైన దళితులు,గిరిజనులు, అటవీ, ప్రభుత్వ భూముల్లోని గ్రావెల్‌ను మొత్తం కొల్లగొట్టేశారు.

## మాగుంట సంతకం ఫోర్జరీతో అక్రమ తవ్వకాలు

గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అక్రమ మైనింగ్ మాఫియా ధనదాహానికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గారిపైనా ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎంపి మాగుంటకు తెలియకుండా మాగుంట లే అవు ట్ పేరుతో కొందరు బినామీలతో దొంగతనంగా అను మతులు పొంది అక్రమ తవ్వకాలకు పాల్పడటంతో మైనింగ్ అధికారులు కేసు నమోదుచేశారు. చివరకు ఈ విషయం పత్రికల్లో చూసిన మాగుంట తమకు తెలియకుండా తమపేరుపై గ్రావెల్ కోసం దొంగత నంగా దరఖాస్తు చేసిన విషయం తెలుసుకొని బిత్తర పోయారు.

ఇంకా ఇలాంటివి తమపేరుపై ఏమేం చేశారోనని భయాందోళనలకు గురైన మాగుంట ఇక పై తనపేరుతో ఏ దరఖాస్తు వచ్చినా తనను సంప్రదిం చకుండా ఎవరికీ అనుమతులు మంజూరు చేయ వద్దని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పామాయిల్ ఫ్యాక్టరీలు, పవర్ ప్రాజెక్టులను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఆయా పరిశ్రమలు, ప్రాజెక్టుల్లోని పనులతో పాటు పోర్టు ఆవరణలో జరిగే ప్రధాన పనులను తన చేతు ల్లోకి తీసుకుని కోట్లు గడిస్తున్నారు. చివరకు లేబర్ కాంట్రాక్టుల్లో కూడా కమీషన్లు తీసుకుంటూ వాటాలు పెట్టుకున్నాడు. వైసీపీ నాయకులే ఆయన తీరు చూసి అసూయపడే పరిస్థితి వచ్చింది.

## కాకాణి అవినీతిపై ఎసిబికి ఫిర్యాదులు

మరోవైపు కాకాణి అవినీతిపై ఏసీబీకి కూడా పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. వాటన్నింటిపై తాము విచారణ జరపలేమని, ప్రభుత్వం సిఫారసు చేసిన ఒక్క అంశంపైనే విచారణ సాగిస్తామని చెప్పి వెళ్లిపోయారు. రెండేళ్లకు సంబంధించి సమగ్ర విచారణ జరిగితే భారీ స్కామ్ వెలుగులోకి వచ్చే అవకాశముంది. వెంకటాచలం మండలంలోనూ ఎమ్మెల్యే గోవర్ధన్ రెడ్డి భూఅక్రమాలకు అంతేలేకుండా పోయింది. ఈ మండలంలో క్రిష్ణపట్నం రోడ్డు, చెన్నై-కోల్ కతా జాతీయ రహదారి ఉండటంతో భూముల విలువ భారీగా పెరిగిపోయింది. ఈ క్రమంలో నెల్లూరు నగరానికి కూతవేటు దూరంలో ఉండే కాకుటూరులో సుమారు 100 కోట్ల విలువైన 20 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించి రాత్రికి రాత్రే రికార్డులు తారుమారు చేశారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యే ఒత్తిడితో స్థానిక తహసీల్దారు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆయన మరింత రెచ్చిపోయి వందల ఎకరాలకు సంబంధిం చిన రికార్డులను ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం మార్చేశారు. వంద ఎకరాలకు సంబంధించి అక్రమా లు జరిగాయని ఇటీవలే నెల్లూరు జిల్లా కలెక్టర్ కు సాక్ష్యాధారాలతో టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. మరో వంద ఎకరాలకు సంబంధించి కూడా ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఒక్క వెంకటాచలం మండలం లోనే 400 కోట్ల భూకుంభ కోణాలు జరిగాయని వైసీపీ నాయకులే బాహాటంగా విమర్శలు గుప్పిస్తు న్నారు. ఈ భారీ భూకుంభ కోణానికి సంబంధించి టీడీపీ నేతలు ప్రత్యేక శ్రద్ధపెట్టి పక్కా ఆధారాలు వెలికితీస్తున్నారు. గూడూరు డివిజన్‌లోని చిల్లకూరు మండలంలో సుమారు 240 ఎకరాల భూమికి సంబంధించి రికార్డులు తారుమారయ్యాయి. ఈ అక్రమాలకు సంబంధించి తహసీల్దారును సస్పెండ్ చేయడంతో పాటు పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

ఈ కేసులో అరెస్ట్ అయిన దరిశి విజయబాబు సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ముఖ్య అనుచరుడు. నెల్లూరు జిల్లాలో జరిగిన భూకుంభకోణా లకు సంబంధించి అరెస్ట్ అయిన వారిలో ఏడుగురు ఎమ్మెల్యే కాకాణి అనుచరులే. ఆన్‌లైన్ రికార్డులను తామమారు చేయడంలో కీలకంగా వ్యవహరించిన కంప్యూటర్ ఆపరేటర్ రాజేష్ ఎమ్మెల్యే ఇంట్లో మనిషి కావడంతో ఈ రోజుకీ అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఇక సర్వేపల్లి నియోజకవర్గంలో గోవర్ధన్ రెడ్డి పెట్టించే అక్రమ కేసులకు అంతే లేదు. చివరకు అగ్రవర్ణ మహిళతో పాటు గిరిజన ఆడపడుచులను కూడా ఆ కేసుల కోసం పావుగా మార్చేస్తున్నారు. సర్వేపల్లి రిజర్వాయర్‌లో అక్రమ మైనింగ్ సందర్భం గా వైసీపీ, టీడీపీ నాయకులు వందల మంది మోహరించి ఉద్రిక్తత నెలకొన్న సందర్భంలో తనపై అత్యాచార యత్నం చేయబోయారని గిరిజన మహిళ చేత ఫిర్యాదు చేయించి, దాని ఆధారంగా టీడీపీ నాయకుడిపై రౌడీషీటు ఓపెన్ చేయించాడు. జిల్లా లోని మరే నియోజకవర్గంలో లేనన్ని హత్యా యత్నా లు, అత్యాచార యత్నాలు, అట్రాసిటీ కేసులు సర్వే పల్లి నియోజకవర్గంలో బనాయిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులు, ప్రశ్నించే గళాలపై ఉక్కు పాదం మోపుతూ వందలకోట్ల అక్రమార్జన చేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాపాల పుట్ట బద్దలయ్యేరోజు దగ్గర్లోనే ఉంది.

## సింహపురి తులసీవనంలో...

# గంజాయిమొక్క కాకాణి!

- మహనీయులు పుట్టిన గడ్డపై అవినీతి వటవృక్షం!
- అక్రమసంపాదనలో అచ్చొచ్చిన రాయల్ ప్యాలెస్ పేరుతో ఇల్లు
- దేశచరిత్రలో కోర్టునుంచి పత్రాలు కొట్టేసిన తొలి క్రిమినల్ నేత
- ఫోర్జరీ పత్రాలతో రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు ఆరోపణలు
- నకిలీమద్యంతో అమాయకుల ప్రాణాలు బలిగొన్న నరహంతకుడు
- మూడేళ్లలో కొండలు, గుట్టలన్నీ మాయంచేసి కోట్లలో ఆర్జన

(చైతన్యరథం ప్రత్యేకప్రతినిధి - నెల్లూరు)

ఎందరో మహనీయులు, మహానుభావులు పుట్టిన తులసీవనం లాంటి నెల్లూరు జిల్లాలో కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి గంజాయి మొక్కలు కూడా పుట్టాయి. సినీ, రాజకీయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయి ఖ్యాతిగడించిన ప్రము ఖులు పుట్టినగడ్డ సింహపురిలోకోర్టులో పత్రాలు దొంగిలించి యావత్ న్యాయవ్యవస్థకు సవాల్ విసిరిన కాకాణి వంటి గజదొంగలు కూడా జన్మించారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి ప్రభుత్వం నేతలకు ఎంతటి ఘనమైన నేరచరిత్ర ఉంటే అన్ని అదనపు మార్కులు లభిస్తాయి.ప్రజాసంపదను కొల్లగొట్టి ఎంతభారీగా తాడేపల్లి ప్యాలెస్‌కు ముడుపులు పంపితే ఉన్నతస్థాయి పదవులకు అదనపు అర్హతగా నిలుస్తోంది. జగన్ రెడ్డి ఇచ్చిన టాస్క్ లన్నింటినీ సక్సెస్‌ఫుల్‌గా పూర్తిచేసి డిస్టెంక్షన్ మార్కులు సాధించి మలివిడత మంత్రి వర్గంలో స్థానం సంపాదించారు సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్‌రెడ్డి. సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి దోపిడీ, ల్యాండ్ మాఫియా,గ్రావెల్, ఇసుక దోపిడీ, అక్రమ టోల్ గేట్లు తదితర వ్యవహారాలతో మూడేళ్లలో వందల కోట్లు ఆర్జించారు.

సర్వేపల్లి రిజర్వాయర్‌లో కాకాణి తన బినామీలతో యథేచ్ఛగా చేసిన గ్రావెల్ తవ్వ కాలపై మాజీమంత్రి అనిల్‌కుమార్ నేరుగాజిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేసి విచారణ జరిపించారు. సర్వే పల్లి రిజర్వాయర్‌లో పెద్దఎత్తున అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిగినట్లు ఇరిగేషన్, మైనింగ్ అధికారులు నిర్ధారించినప్పటికీ ఇప్పటివరకు చర్యలు లేవు.



### ల్యాండ్ మాఫియా సామ్రాజ్యధినేత

పొదలకూరు, వెంకటాచలం మండలాలను తన ల్యాండ్ మాఫియాకు అడ్డాగా మార్చుకున్నారు. కాకాణి మైనింగ్ మాఫియా దెబ్బకు సర్వేపల్లి నియోజకవర్గంలో తిప్పలు,గుట్టలు,కొండలు,వాగులు, వంకలు, చెరువులు, ప్రభుత్వ భూములు పూర్తిగా రూపు కోల్పోయాయి.ఎమ్మెల్యే గోవర్ధన్‌రెడ్డి అక్రమసంపాదన, దోపిడీ పర్వం, వ్యవహారశైలితో పాటు కుట్ర పూరితంగా పెడుతున్న అక్రమకేసులను చూసి ఆయనచుట్టూ ఉండే వైసీపీ నాయకులే నివ్వెరపోతున్న పరిస్థితి నెలకొనే పరిస్థితి నెలకొంది. సొంత మండలం పొదలకూరులో భారీ కుంభకోణాలకు తెరలేపాడు.వైసీపీ అధికారంలోకి రాగానే ప్రొబేషనరీ అధికారి అయిన తహసీల్దారు స్వాతిని ఇక్కడనియమించుకుని రెండేళ్లకాలంలో ఆమె ద్వారా చేయించని అక్రమాలు లేవు. ఇరిగేషన్, దేవాదాయ,ప్రభుత్వ భూములను అన్యా క్రాంతంచేసి కోట్లు గడించారు. ఈ భూదందాపై తెలుగుదేశంపార్టీ నాయకులు కలెక్టర్ చక్రధర్‌బాబుకు ఆధారాలతో సహాఫిర్యాదుచేశారు. కళ్లముందే సాక్ష్యాలు కనిపిస్తున్నా ఎమ్మెల్యే కాకాణికి భయపడి నిస్సహాయంగా మిగిలిపోయారు. చివరకు ఈ అంశంపై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన సిబ్బందితో లోకాయుక్తకు ఫిర్యాదులు చేయించడంతో కలెక్టర్ స్పందించారు.ఫిర్యాదులో పేర్కొన్న 10 అంశాల్లో 8వాస్తవమేనని నిర్ధారించారు. ఒక అంశానికి సంబంధించి ఫైల్ కని పించడం లేదని మరొకటి మాత్రం నిబంధనల ప్రకారమే జరిగిందని పేర్కొన్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో స్వాతిపై సస్పెన్షన్ వేటువేశారు.

### నకిలీమద్యంతో అమాయకుల ప్రాణాలు బలి

2014ఎన్నికల సందర్భంగా గోవా నుంచి క్వార్టర్ రూ.10 చొప్పున చీప్ లిక్కర్ తీసుకొచ్చి అమాయకులకు పంచి పలువురిని బలితీసుకున్నాడు. పిడతాపోలూరు ప్రాంతంలో ఆ చీప్ లిక్కర్ తాగిన ఐదారు రోజులకు పలువురు చనిపోతే వారి కుటుంబసభ్యులకు డబ్బులిచ్చి మేనేజ్ చేసుకున్నాడు. ఆ మందు తాగిన అనేక మంది మానసిక వికలాంగులుగా మారిపోయారు. గవర్నర్ పాలన సాగుతున్న ఆ సమయంలో గోవర్ధన్‌రెడ్డిపై నకిలీ మద్యానికి సంబంధించి నాలుగు కేసులు నమోదయ్యాయి.ఇంటర్నేషనల్ స్మగ్లర్ అయిన అప్పా ఈ కేసులోనే గోవర్ధన్‌రెడ్డికి సహముద్దాయిగా జైలులోఉండి చనిపోయాడు.నకిలీ మద్యంకేసుల నుంచి తప్పించుకోవడానికి టీడీపీ అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు వద్దకు కాళ్లబేరానికి వచ్చాడు. టీడీపీలో చేరుతానని చంద్రబాబును ప్రాథేయపడ్డారు.

### కాకాణికి అచ్చొచ్చిన రాయల్ ప్యాలెస్!

సర్వేపల్లి నియోజకవర్గంలోని ఎస్ఎన్ జె డిస్టలరీస్ యాజమాన్యాన్ని బెదిరించి రాయల్ ప్యాలెస్ అనే బ్రాండును సొంతం చేసుకున్నాడు. ఆ బ్రాండ్ మద్యం విక్రయాల ద్వారా నెలనెలా కోట్ల రూపాయల కమీషన్ ఆర్జిస్తున్నారు. ఇలా అక్రమంగా సంపాదించిన సొత్తుతో హైదరాబాద్ లోని వంశీ రామ్ బిల్డర్స్ వద్ద ఇద్దరు కూతుర్ల పేరుతో రూ.40కోట్ల విలువైన రెండు కమర్షియల్ బ్లాక్‌లు కొనుగోలుచేశారు.నెల్లూరులోనూ తాను ప్రస్తుతం ఉంటున్న ఇంటివెనుకే రాయల్ ప్యాలెస్ నిర్మిస్తున్నాడు. ఈ ఇల్లు తాడేపల్లిలో సీఎం జగన్ నివాసం ఉంటున్న భవనం కంటే పెద్దదిగా ఉందని పార్టీ నేతల్లోనే చర్చ జరుగుతోంది. మొదట్లో కరోనా సాయం పేరుతో దండిన సొత్తుతో నిర్మించిన ఈ ఇంటికి కరోనా హౌస్ అని వైసీపీ నేతలే పేరుపెట్టారు. ప్రస్తుతం రాయల్ ప్యాలెస్ బ్రాండ్ ఆదాయంతో ఆ భవనాన్ని మరింత విస్తరించడంతో ఇప్పుడు దానిని రాయల్ ప్యాలెస్‌గా పిలుచుకుంటున్నారు. సొంత మండలం పొదలకూరులో సుమారు 300ఎకరాలకు పైగా భూములను సమకూర్చుకున్నాడు. ఎమ్మెల్యే గోవర్ధన్‌రెడ్డి అనతి కాలంలో సంపాదించిన వందల కోట్లకు పడగలెత్తిన విధానాన్ని కథలు కథలుగా చెప్పుకుంటున్నారు.

### ఫోర్జరీ కింగ్ కాకాణి!

సోమిరెడ్డి కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయంటూ 2016 డిసెంబరులో సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణిగోవర్ధన్ రెడ్డి నకిలీపత్రాలు తయారు చేయించాడు.అప్పట్లో నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మొదటి ముద్దాయి. ఈకేసులో రెండో ముద్దాయి అయిన చిరంజీవి అలియాస్ మణిమోహన్‌ను అప్పట్లో పోలీసులు అరెస్ట్ చేసి ఆరా తీయగా ఏ3, ఏ4ల పేర్లు కూడా చెప్పి నకిలీపత్రాలు ఎలా తయారుచేశారో వివరించి నేరాన్ని ఒప్పుకున్నారు.హాంకాంగ్, మలేషియా, సింగపూర్ దేశాల్లోని బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నట్లు పత్రాలు, నకిలీ వీసాలు, తప్పుడు పాస్‌పోర్టులు, ఆస్తి పత్రాలను తయారుచేసిన ఫొటోస్టూడియోలు కూడా ఏ3, ఏ4లవిగా గుర్తించి పోలీసులు అరెస్ట్‌చేసి జైలుకి పంపారు. ప్రధాన ముద్దాయి అయిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాత్రం అప్పట్లో రెండు నెలలు పారిపోయాడు. ఆయన పాల్పడిన నేర తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. చివరికి సుప్రీంకోర్టును ఆశ్రయించి కండీషన్ బెయిల్ పొందాడు. ఈ రోజుకీ బెయిల్‌పై తిరుగుతున్నాడు. 2016లో నమోదైన ఈ కేసుకు సంబంధించి హియరింగ్ ప్రక్రి

(మిగతా వివరాలు 5వ పేజీలో)




నందమూరి బాలకృష్ణ నిర్వహించే అన్ స్టాపబుల్ -2 టీవీ షో లో భాగంగా అతిథిగా అన్నపూర్ణ స్టూడియోకి వెళ్లిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు. హైదరాబాద్‌లో ఈ షో షూటింగ్‌కు వెళ్ళిన టీడీపీ అధినేతకు స్వాగతం పలికిన నిర్వాహకులు, సిబ్బంది.







# చంద్రబాబునాయుడు విజయదశమి శుభాకాంక్షలు



అమరావతి, అక్టోబర్ 4 (చైతన్య రథం): తెలుగు ప్రజలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుకుంటున్న ఈ దసరా వేళ దుర్గమ్మ ఆశీస్సులతో సకల జనులకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రతిఇంటా సుఖశాంతులు నెలకొని జగన్మాత అనుగ్రహించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కనకదుర్గమ్మ కరుణా కటాక్షాలు ఏపీ ప్రజలపై ఉండాలని, ఆ తల్లి చల్లని చూపులతో రాష్ట్రం సుభిక్షమై సుసంపన్నమై వెలిగే రోజులు రావాలని చంద్రబాబునాయుడు ఆకాంక్షిం చారు.

## తెలుగుప్రజలకు దసరా శుభాకాంక్షలు



తెలుగు ప్రజలకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ... యావత్ తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు. ఈ దసరా పండుగ తెలుగుప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలని కోరుకుంటున్నాను. ఈ దసరా పండుగను రాష్ట్రప్రజలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు అచ్చెన్న పేర్కొన్నారు.

# ఎస్పీ బాలు విగ్రహానికి తీవ్ర అవమానం

## టాయ్ లెట్ల వద్ద పడేసిన గుంటూరు కార్పొరేషన్ సిబ్బంది

గుంటూరు, అక్టోబర్ 4 (చైతన్య రథం): గుంటూ రులో గానగంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం విగ్ర హానికి ఘోరమైన అవమానం జరిగింది. కళాదర్బార్ సంస్థ వారు విగ్రహావిష్కరణ కోసం మదర్ థెరిస్సా సెంటర్లో విగ్రహాన్ని ఉంచగా, అనుమతి లేదంటూ మున్సిపల్ అధికారులు అక్కడ నుంచి తొలగించారు. తొలగించిన విగ్రహాన్ని మున్సిపల్ సిబ్బంది మరుగు దొడ్డి వద్ద నిర్లక్ష్యంగా పడేశారు. నగరపాలక సంస్థ తీరుపై ఎస్పీబీ అభిమానులు తీవ్రఆగ్రహం వ్యక్తచేస్తూ ఎస్పీబీకి వైసీపీ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.

### తెలుగుప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**టిడిపి అధినేత చంద్రబాబునాయుడు**

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంని అవమానించినందుకు ప్రభుత్వం వెంటనే తెలుగు ప్రజలకు క్షమాపణ చెప్పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఎస్పీ బాలు మన తెలుగువారు అని చెప్పుకోవడమే మనకు గర్వకారణం... ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి అనుమతి లేదంటూ తొలగించడం, ఇంకా ఘోరంగా




తొలగించిన విగ్రహాన్ని మరుగుదొడ్డిలో పెట్టడంతెలుగుజాతికే అవమానకరమని అన్నారు.

### విగ్రహాన్ని మరుగుదొడ్ల వద్ద పడేయడం దుర్మార్గం: లోకేష్

గానగంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం విగ్ర హం తొలగించి, మరుగుదొడ్ల దగ్గర పడేసి జగన్ సర్కారు ఘోరంగా అవమా నించిందని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల పేర్లు మార్చడం, విగ్రహా లు తొలగించడం వైసిపి ప్రభుత్వానికి నిత్య కృత్యంగా మారింది. గుంటూరులోని మదర్ థెరీసా కూడలిలో కళా దర్బార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలు విగ్రహాన్ని అనుమతులు లేవంటూ మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. బహుముఖ ప్రజ్ఞాశాలి బాలు విగ్రహాన్ని ప్రభుత్వం తిరిగి ప్రతిష్టించాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు.

# ఏపీ సీఐడీ పోలీసులపై చర్యలు తీసుకోండి

## తెలంగాణ చైల్డ్ రైట్స్ కమిషన్‌కు వర్ల రామయ్య ఫిర్యాదు

అమరావతి, అక్టోబరు 4 (చైతన్యరథం): ఏపీ సీఐడీ పోలీసులుగా చెబుతున్న నలుగురు వ్యక్తులపై తెలంగాణ చైల్డ్ రైట్స్ కమిషన్ కు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. అక్టోబరు 1న హైదరాబాద్‌లో ఏపీ సీఐడీ పోలీసుల వికృత చేష్టలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు చింతకాయల విజయ్ ఇంట్లోకి సివిల్ డ్రెస్‌లో ఉన్న నలుగురు వ్యక్తులు చొరబడినట్లు తెలిపారు. వారు ఫ్లాట్‌లోకి బలవంతంగా ప్రవేశించి విజయ్ డ్రైవర్‌ను కొట్టినట్లు పేర్కొన్నారు. షెల్ఫులు, కబ్బోర్డులు తెరిచి వస్తువులను చెల్లా చెదురు చేసినట్లు వివరించారు. సివిల్ డ్రస్‌లో ఉన్న ఆ నలుగురు వ్యక్తులు ఏపీ సీఐడీ పోలీసులని సమాచారం ఉందన్నారు. విజయ్ 5 ఏళ్ల కుమార్తెను "మీ నాన్న ఎక్కడ" అని పదేపదే ప్రశ్నించి, భయభ్రాంతులకు, తీవ్ర మానసిక వేధింపులకు గురిచేసినట్లు తెలిపారు. ఐదేళ్ళ, రెండేళ్ళ వయస్సున్న పిల్లల ఫోటోలను సీఐడీ పోలీసులుతీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.పోలీసులు ప్రశ్నించడంతో చిన్నారుల మానసిక వేదనకు గురయ్యారన్నారు.




పిల్లలతో అనుచితంగా ప్రవర్తించిన ఏపీ సీఐడీ పోలీసులుగా చెబుతున్న ఆ నలుగురిపై చట్ట ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని కోరారు.తగిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసేలా తెలంగాణ పోలీసులను ఆదేశించాలని కమిషన్‌కు వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

# అరాచక పాలన ఎత్తి చూపితే కుల మీడియా అంటారా?

- పడి పడి పాదాభివందనం చేసినా అత్తారింటికెళ్లక తప్పదు
- విజయసాయిరెడ్డికి టీడీపీ ఎమ్మెల్సీ మంతెన హెచ్చరిక

అమరావతి, అక్టోబరు 4 (చైతన్యరథం): జగన్ రెడ్డి అరాచక పాలనను, వైసీపీ నేతల దోపిడిని ఎత్తి చూపితే, దానిని కుల మీడియా అంటారా అని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు ప్రశ్నించారు. ఒక కులంపై నిత్యం విషం చిమ్ముతూ అభూత కల్పనలతో అసత్యాలను ప్రచురిస్తున్న మీ మీడియాని ఏమనాలని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో నిలదీశారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు వంత పడుతూ, వారి అడుగులకి మడుగులొత్తుతున్న మీడియాని ఏ పేరుతో పిలవాలో వీసా రెడ్డే చెప్పాలన్నారు. ప్రజల తరుపున నిత్యం పోరాటం చేస్తున్న మీడియాపై విషం చల్లడం కుటిల మనస్తత్వానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రజల మీడియా ఏదో, ప్రభుత్వానికి కొమ్ము కాసే మీడియా ఏదో జనం గమనిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ తట్టుకోలేకే వైసీపీ దగుల్బాజీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వయసు పైబడుతున్న కొద్దీ వీసా రెడ్డికి మతిమరుపు రోగం ఎక్కువ అవుతోందని ఎద్దేవా చేశారు. అబద్దాలను నిజాలుగా చిత్రించడంలో విజయసాయిని మించిన మోసగాడు మరొకరు ఈ ప్రపంచంలో లేరని కితాబిచ్చారు. రాచరిక వ్యవస్థలో వున్నట్లు, తన సొంత రాజ్యాంగం అమలులో వున్నట్లు విజయసాయి భ్రమిస్తున్నాడని విమర్శించారు. విజయసాయి ది నోరా లేక లెట్రిన్ ట్యాంకా అని ప్రజలకు అనుమానం కలుగుతుందన్నారు. విజయసాయి రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా ఉండి వాడుతున్న భాష పశువులు కాసుకునే వారు కూడా వాడరని పేర్కొన్నారు.



తన అసమర్ధతను కప్పి పుచ్చుకోవడానికి చంద్రబాబు నాయుడుపై నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతున్నారని మండిపడ్డారు. ఇది ఆయన వినాశకాలానికి విపరీత బుద్ధన్నారు. నువ్వు మొగాడివి అయితే అభివృద్ధిలో చంద్రబాబుతో పోటీ పడు, అంతే తప్ప పోటీ పడలేక పిచ్చి కూతలు కూస్తే నీకు ఎర్రగడ్డ పిచ్చి ఆస్పత్రే గతని హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిన్ను ఆరోగ్యశ్రీలో చేర్చి మతిమరుపు రోగానికి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ఢిల్లీ పెద్దలకు పడిపడి పాదాభివందనం చేస్తే రాష్ట్రంలో ఫ్యాన్ రిపేరు కాదు. అందరి కాళ్ళు మొక్కినా చివరకి అత్తారింటికి పోక తప్పదని మంతెన సత్యనారాయణ రాజు విజయసాయిరెడ్డిని హెచ్చరించారు.

### బ్రాహ్మణుల మనోభావాలు

# దెబ్బతీస్తున్న ప్రభుత్వం

**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్**

అమరావతి, అక్టోబరు 4(చైతన్యరథం): బాల సుబ్రహ్మణ్యం వంటి మహాగాయకుడి విగ్రహాన్ని తొలగించడం ద్వారా ఈ ప్రభుత్వం బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్ మండిపడ్డారు. గుంటూరు లక్ష్మీపురం సెంటర్‌లోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద కళాదర్బార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని తొలగించడం అన్యాయం అని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గుంటూరులో 200పైగా విగ్రహాలకు అనుమతిలేదని, వాటిని తొలగించకుండా, దీనిని తొలగించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభిమానులు చందాలు వేసుకుని ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గపు చర్య అన్నారు. బాలు విగ్రహన్ని తొలగించి ఈ ప్రభుత్వం కళాకారులను అవమానించిందని మండిపడ్డారు. బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అణగదొక్కే ప్రయత్నాలు మానుకోవాలని హితవుపలికారు. బాలసుబ్రహ్మణ్యం అంతటి గాయకుడికి ఈ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని శిష్టా లోహిత్ ప్రశ్నించారు.

### అంజూయాదవ్ పై

# జాతీయ మహిళా కమిషన్ సీరియస్!

- ఎఫ్ఐఆర్ నమోదుచేసి విచారణ జరపాలని డీజీపికి ఆదేశం
- బాధిత మహిళకు మెరుగైన వైద్యసాయం అందించాలన్న కమిషన్


శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 (చైతన్య రథం): శ్రీకాళహస్తి సిఐ అంజూయాదవ్ ఓ మహిళా చిరువ్యాపారాన్ని ఇటీవల వ్యవహరించిన తీరుపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఈ ఘటనపై తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయగా, కమిషన్ చైర్ పర్సన్ రేఖా శర్మ వేగంగా స్పందించారు.

శ్రీకాళహస్తిలో సామాన్య మహిళపై దాష్టీకం ప్రదర్శించిన అంజూయాదవ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందిగా మహిళా కమిషన్ డీజీపిని ఆదేశించింది. ఘటనపై నిర్దేశిత కాలపరిమితితో దర్యాప్తు పూర్తిచేయాల్సిందిగా ఆదేశించింది. బాధిత మహిళకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలు జారీచేస్తున్నట్లు జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మ ట్విట్టర్ లో పేర్కొన్నారు.

## జాతీయం
## NATIONAL NEWS

### రాహుల్ ప్రధాని అయితే
# ప్రత్యేకహెూదాపైనే తొలిసంతకం

### కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్




కర్నూలు, అక్టోబరు 4: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా ఫైల్ పైనే తొలి సంతకం చేస్తారని ఆ పార్టీ నేత జైరాం రమేష్ చెప్పారు. భారత్ జోడో యాత్ర ఈ నెల 18న ఏపీలోకి ప్రవేశించనున్న నేపథ్యంలో కర్నూలులో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోమరో సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌తో కలిసి ఆయన మాట్లాడారు.

తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో పూర్తి చేసుకుని ఈనెల 18న ఏపీలోకి పాదయాత్ర ప్రవేశిస్తుందని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజక వర్గం నుంచి మంత్రాలయం వరకు నాలుగు రోజుల పాటు 95 కి.మీ మేర ఈ యాత్ర కొనసాగుతుందని వివరించారు. అనంతరం తెలంగాణలో 13 రోజుల పాటు యాత్ర జరుగుతుందని ఆయన చెప్పారు. టీ ఆర్ఎస్ బీఆర్ఎస్ కాదని,టీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ తప్ప దని చెప్పారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఏపీ కి ప్రత్యేక హెూదా ప్రకటించారని, వెంకయ్య నాయుడు ఐదేళ్లు కాదు బీజేపీ అధికారంలోకి వస్తే 10 ఏళ్ళు ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన ఏం చేశారని ప్రశ్నించారు.

### ఏపీ ప్రజలను గాయపరిచిన విభజన: దిగ్విజయ్ సింగ్

రాష్ట్రవిభజన ఏపీ ప్రజలను గాయపరిచినట్లు దిగ్వి జయ్‌సింగ్ అంగీకరించారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పారు. మన దేశానికి ప్రధాన బలం భిన్నత్వంలో ఏకత్వమని,బీజేపీ దానినినాశనం చేస్తోందన్నారు.ఏపీ కాంగ్రెస్‌వ్యవహారాల ఇన్‌చార్జి ఊమెన్‌చాందీ, ఐపీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్, ఏపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ తులసిరెడ్డి,ఎంపీ ఉత్తమకుమార్‌రెడ్డి, కర్నూలు జిల్లా నేతలు పాల్గొన్నారు.




### 105 ప్రాంతాల్లో
# సీబీఐ దాడులు

న్యూఢిల్లీ, అక్టోబరు 4: దేశవ్యాప్తంగా సీబీఐ(సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) మంగళవారం 105 ప్రాంతాల్లో దాడులు చేసింది. పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 'ఆపరేషన్ చక్ర' పేరుతో ఈ దాడులు నిర్వహించారు. ఆర్థిక నేరాలకు పాల్పడి సైబర్ నేరగాళ్ల కార్యాలయాలు, ఇళ్లలో సోదాలు నిర్వహించింది. రూ.1.5కోట్ల నగదు, 1.5 కిలోల బంగారంతో పాటు భారీ మొత్తంలో డిజిటల్ ఆధారలను స్వాధీనం చేసుకుంది. నగదు, బంగారం రాజస్థాన్ రాష్ట్రంలో స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. దాదాపు 300 మందికి పై నిఘా పెట్టి ఈ దాడులు జరిపారు. 87 ప్రాంతాల్లో సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు సీబీఐ అధికారులు చెప్పారు.

ఇంటర్ పోల్,అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్ బీఐ), రాయల్ కెనడియన్ మౌంటెన్ పోలీస్, ఆస్ట్రేలియన్ ఫెడరల్ పోలీసుల సమాచారం ఆధారంగా ఈ శోధాలు నిర్వహించి నట్లు తెలిపారు. అండమాన్, నికోబార్ దీవుల్లోను, ఢిల్లీ, చంఢీగఢ్, పంజాబ్, కర్ణాటక,అస్సాం రాష్ట్రాలలో సోదాలు నిర్వహించి నట్లు సమాచారం. అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని పూణె, అహ్మదాబాద్‌లలో రెండు చోట్ల దాడులు చేసి, కాల్ సెంటర్ల పేరుతో నిర్వహించే వ్యవహారాలను గుర్తించారు. ఈ సమాచారాన్ని ఎఫ్ బీఐకి తెలియజేసినట్లు సీబీడీ అధికారులు చెప్పారు.

## నేటి నుంచి నాలుగు నగరాల్లో రిలయన్స్ జియో 5 జీ సేవలు

దసరా పండుగ సందర్భంగా ప్రయోగాత్మకంగా నాలుగు నగరాల్లో 5జీ సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రిలయన్స్ జియో సంస్థ మంగళవారం తెలిపింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, వారణాసి నగరాల్లోని జియో వినియోగదారులకు మాత్రమే బుధవారం నుంచి 5జీ సేవలను అందించనున్నట్లు ప్రకటించింది. అయితే, తొలిరోజు కొందరికే ఈ సేవలు అందనున్నాయి.ఎంపికచేసిన వినియోగదారులకు 'జియో వెల్‌కం ఆఫర్' అని మెసేజ్ పంపారు. ప్రస్తుతం అందించే ఈ5జీ సేవలు పరీక్షించడానికి మాత్రమే.వాణిజ్యపరంగా మార్కెట్‌లోకి అందుబాటులోకి రావడానికి కొంత సమయం పడుతుంది. రాండమ్‌గా ఎంపిక చేసిన వినియోగదారులకు మాత్రమే ఈ సేవలు అందుతాయి. వినియోగదారులు ప్రస్తుతం వాడుతున్న తమ హ్యాండ్‌సెట్, సిమ్‌ను మార్చాల్సిన అవసరం లేదని సంస్థ తెలిపింది. ప్రయోగాత్మకంగా అందిస్తున్న తొలి దశలో 1జీబీపీఎస్ వేగంతో అన్‌లిమిటెడ్ 5 జీ డాటాను వినియోగదారులు పొందుతారని రిలయన్స్ జియో సంస్థ పేర్కొంది. భారతదేశం అంతటా 5జీ సేవలు వేగంగా అందించడానికి ప్రయత్నిస్తున్నట్లు రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ చైర్మన్ ఆకాష్ ఎం అంబానీ చెప్పారు.

భారతదేశం డిజిటల్ విప్లవానికి నాయకత్వం వహిస్తోందన్నారు. తమ వినియోగదారులు 5జీ సేవల విలువను గుర్తించే వరకు ధరల్లో ఎలాంటి మార్పు చేయబోమని ఆ సంస్థ స్పష్టం చేసింది.

కాగా, దేశంలోని 8 నగరాల్లో ఎయిర్‌టెల్ 5జీ సేవలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఎంపిక చేసిన నగరాల్లో ఈ సేవలు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఈ 5జీ సేవలు 4జీ కంటే పది రేట్లు వేగంగా ఉంటాయని టెలికాం కంపెనీలు చెబుతున్నాయి. ఈ 5జీ టెక్నాలజీ ద్వారా ఎంత పెద్ద వీడియోనైనా కొన్ని సెకన్లలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రచారం జరుగుతోంది.


## గజ్జర్, బకర్వాల, పహారీలకు ఎస్టీ హెూదా: అమిత్ షా ప్రకటన

శ్రీనగర్, ఆక్టోబరు 4: గుజ్జర్లు, బకర్వాల్, పహారీ సామాజిక వర్గాలను త్వరలో ఎస్టీ జాబితాలో చేర్చనున్నట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటించారు. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరీలో మంగళవారం నిర్వహించిన భారీర్యాలీని ఆయన ప్రారంభించారు.వారికి విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు. పహారీలకు ఎస్టీ హెూదా అమలైతే ఒక భాష మాట్లాడే వర్గానికి రిజర్వేషన్లు కల్పించడం దేశంలోనే తొలిసారి అవుతుంది. ఇందుకు కేంద్రం పార్లమెంట్‌లో రిజర్వేషన్ల చట్టాన్ని సవరించవలసి ఉంది. జస్టిస్ శర్మన్ కమిషన్ గుజ్జర్లు, బకర్వాల్, పహారీలకు రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసినట్లు అమిత్ షా చెప్పారు. ఆర్టికల్ 370రద్దు తర్వాతే రిజర్వేషన్ల అమలుసాధ్యమవుతాయన్నారు. వాటిని తొలగించడంతో ఇప్పుడు గిరిజనులు వారి హక్కులు పొందుతారని చెప్పారు. 70 ఏళ్లుగా కశ్మీర్‌ను మూడు కుటుంబాలే పాలించాయని.. ప్రజాస్వామ్యాన్ని వాళ్ల కుటుంబాలకే పరిమితం చేశారని విమర్శించారు.




### పాఠాలు సరిగా చెప్పలేదన్న ఫిర్యాదుతో
## 84 ఏళ్ల అమెరికన్ ప్రొఫెసర్ తొలగింపు

న్యూయార్క్: తమ గురువు సరిగా బోధించడకపోవడం వల్ల తమకు పేలవమైన గ్రేడ్‌లు వచ్చాయని విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో 84ఏళ్ల అమెరికన్ ప్రొఫెసర్ ఉద్యోగ బాధ్యతలనుంచి తొలగింపునకు గురయ్యారు. ప్రొఫెసర్ జోన్స్ మధ్యంతర పరీక్షల సంఖ్యను మూడు నుండి రెండుకి తగ్గించారన్నది మరొక అభియోగంగా ఉంది. ఆర్గానిక్ కెమిస్ట్రీ రంగంలో ప్రసిద్ధి చెందిన మైట్ ల్యాండ్ జోన్స్ కు వ్యతిరేకంగా విద్యార్థుల బృందం సంతకాల సేకరణ చేయడంతో న్యూయార్క్ విశ్వ విద్యాలయం నుండి ఆయన ఉద్వాసనకు గురయ్యారు.జోన్స్ బోధనా పద్ధతులు చాలా కఠినంగా ఉన్నందున అతని సబ్జెక్టులో పేలవంగా స్కోర్ చేస్తున్నామని 82మంది విద్యార్థుల బృందం ఫిర్యాదు చేశారు. న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం మేము మా స్కోర్‌ల గురించి చాలా ఆందోళన చెందుతున్నాము. ఆ గ్రేడ్లు తమ కృషి, వెచ్చించిన సమయానికి ఖచ్చితమైన ప్రతిబింబం కాదని గుర్తించామని విద్యార్థులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్కువ గ్రేడ్‌లు ఉన్న తరగతి విద్యార్థుల అభ్యాసం, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడంలో వర్సిటీ విఫలమైంది.



# గ్రిడ్ వైఫల్యంతో బంగ్లాదేశ్ అంధకారం

### రాజధాని ఢాకాతోపాటు 80శాతం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఢాకా: గ్రిడ్ వైఫల్యం కారణంగా బంగ్లాదేశ్ లో దాదాపు 80శాతానికి పైగా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొంది. బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు వివరాల ప్రకారం స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత దేశంలోని 80శాతానికి పైగా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

గ్రిడ్ వైఫల్యం కారణంగా బంగ్లాదేశ్‌లోని కనీసం 130 మిలియన్ల మంది ప్రజలు మంగళవారం మధ్యాహ్నం కరెంటు లేక ఇబ్బందిపడ్డారు. బంగ్లాదేశ్ వాయువ్య ప్రాంతంలోని కొన్నిప్రదేశాలు కాకుండా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో సైతం విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ఏజెన్సీ ప్రతినిధి షమీమ్ అహ్సాన్ ఎఎఫ్‌పి కి చెప్పారు. 130మిలియన్ల లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు విద్యుత్తు లేక ఇబ్బంది పడ్డారని, ఈ లోపానికి కారణాలు అస్పష్టంగా ఉన్నాయని అహ్సాన్ చెప్పారు. కారణాంతరాలపై ఇంకా విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు. సాంకేతిక లోపం కారణం కావచ్చు. 22 మిలియన్లకు పైగా ప్రజలు నివసించే రాజధాని ఢాకాలో రాత్రి 8 గంటలకు విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందని జూనియర్ టెక్నాలజీ మంత్రి జునైద్ పాలక్ ఫేస్‌బుక్‌లో తెలిపారు.

ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత అంతర్జాతీయంగా పెరిగిన ఇంధన ధరల ఫలితంగా బంగ్లాదేశ్ ఇటీవలి నెలల్లో భారీ విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. విద్యుత్ డిమాండ్‌కు సరిపడా దిగుమతి చేసుకున్న డీజిల్, గ్యాస్‌కు చెల్లింపులు చేయడానికి కష్టపడుతున్న దక్షిణాసియా దేశంలో సుదీర్ఘ బ్లాక్ అవుట్‌లపై ప్రజల ఆగ్రహం తీవ్రమైంది. బంగ్లాదేశ్ చివరిసారిగా నవంబర్ 2014లో ఊహించని బ్లాక్ అవుట్‌కు గురైంది. అప్పట్లో దేశంలో దాదాపు 70 శాతం మంది దాదాపు 10 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు పడ్డారు.

# అమెరికాలో రికార్డు సృష్టించిన 1158 కిలోల భారీ గుమ్మడికాయ




న్యూయార్క్: అమెరికాలో ఓ రైతు పండించిన 1158 కిలోల భారీ గుమ్మడికాయ యుఎస్ లో రికార్డును సృష్టించింది. అక్టోబర్ 2న,న్యూయార్క్ కు చెందిన రైతు స్కాట్ ఆండ్రూస్ తన వ్యవసాయ క్షేత్రంలో పండించిన భారీ గుమ్మడికాయను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించి విజేతగా నిలిచాడు. ఉత్తర అమెరికాలో అతిపెద్ద గుమ్మడికాయను పండించడం ద్వారా అండ్రూస్ ఈ ఘనతను సాధించారు. ఈ భారీ గుమ్మడికాయ అక్టోబర్ 16 వరకు ప్రదర్శనలో ఉంటుంది. 63 ఏళ్ల రైతు 1158 కిలోల బరువున్న భారీ గుమ్మడికాయను పండించి %వి%5,500 (5లక్షల రూపాయలు) ప్రైజ్ మనీని గెలుచుకున్నాడు. లాంచెస్టర్‌లోని వారి పొలంలో 1,158 కిలోల గుమ్మడికాయను పెంచారు. న్యూయార్క్ లో అత్యంత బరువైన గుమ్మడికాయను పెంచాలని ఆశించారు నిర్ణీత ప్రమాణాలకు లోబడి ఆండ్రూస్ గుమ్మడికాయ, జాతీయ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆండ్రూజ్ మాట్లాడుతూ గుమ్మడికాయ మొక్కకు అన్ని ఉత్తమమైన పోషకాలతోపాటు అన్ని ఎరువులు, కెల్ప్, వార్మ్ కాస్టింగ్‌లు, చికెన్ రిఫ్యూజ్, ఒక టన్ను నీరు అవసరమైన ప్రతిసారి ఇవ్వాల్సి ఉందని తెలిపారు. %వి%5,500 ప్రైజ్ మనీతో వచ్చే ఏడాది పోటీలో మట్టిని తిరిగి నింపేందుకు తాను వెచ్చిస్తానని తెలిపారు. పిల్లులు, రాకూన్ల నుండి గుమ్మడికాయను రక్షించడం చాలా కష్టమైన పని అని కూడా ఆయన అన్నారు. అవి గుమ్మడికాయను ప్రపంచంలోని అన్నిటికంటే ఎక్కువగా ఇష్టపడతాయి. అవన్నీ దీన్ని తినాలని కోరుకుంటాయి. నా దగ్గర పిల్లులు ఉన్నాయి, అవి గుమ్మడికాయను కొరికేందుకు ప్రయత్నిస్తుండేవని చెప్పారు. ఇదిలా వుండగా స్కాట్ ఆండ్రూజ్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను బద్దలు కొట్టడానికి దగ్గరగా ఉన్నాడు. ప్రస్తుతం ఇటాలియన్ రైతు 1,225 కిలోల గుమ్మడికాయతో అగ్రస్థానంలో ఉన్నాడు.

# ఎన్టీఆర్‌ను ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరు

● నరసన్నపేటలో 4వరోజు రిలే నిరాహార దీక్ష



నరసన్నపేట (చైతన్యరథం) అక్టోబర్ 4 : విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నాలుగువరోజు సారవకోట మండల టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సంఘీభావం తెలిపారు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం ఈ విషయంలో తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం దివగంత ఎన్టీఆర్, యర్రంనాయుడు విగ్రహాలకు పాలాభిషేకం చేసిన నివాళులర్పించారు. దీక్ష చేపట్టిన వారికి సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతగాక విద్వేషాలు రెచ్చగొడతారా?

● అమదాలవలసలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



ఆమదాలవలస (చైతన్యరథం) అక్టోబర్ 4: ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆమదాలవలసలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతగాక ప్రాంతాలు, వ్యక్తుల మధ్య చిచ్చు పెట్టే విధంగా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిజంగా జగన్‌కు చిత్తశుద్ధిం ఉంటే ప్రభుత్వం ప్రకటించిన విధంగా రాష్ట్రవ్యాప్తంగా 16 మెడికల్ కళాశాలలు నిర్మించి వాటికి ఆయన తండ్రి వైఎస్ఆర్ పేరు పెట్టుకుంటే మంచిదని హితవుపలికారు. ఎప్పుడో నిర్మించిన యూనివర్సిటీకి ఉన్న పేరు తొలగించి ఆయన తండ్రి పేరు పెట్టుకోవడం సిగ్గుమాలిన చర్య అని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని కూన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస మండల అధ్యక్షులు నూకరాజు, శ్రీకాకుళం పార్లమెంటరీ కార్యలయం కోఆర్డినేటర్ బొడ్డేపల్లి గౌరీపతి తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష

● దీక్షకు సంఘీభావం తెలిపిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం) అక్టోబర్ 4: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించి జగన్‌రెడ్డి తన తండ్రి పేరు పెట్టుకున్నంత మాత్రాన ఎన్టీఆర్‌ను ప్రజల నుంచి దూరం చేయలేరని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ లింగసముద్రంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో శ్రేణులు భారీ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సంఘీభావం తెలిపి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్‌పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అవనిగడ్డలో నాలుగో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు





అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 4: ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం పేరును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలంలో టీడీపీ శ్రేణులు చేపట్టీ రిలే నిరాహార దీక్ష నాలుగవ రోజుకు చేరింది. ఎన్టీఆర్ లాంటి మహనీయుల్ని సైతం జగన్‌రెడ్డి ప్రభుత్వం అమానించే విధంగా నడుచుకోవడం దారుణమని, ఎన్టీఆర్ పేరు తొలగింపును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపు నీచమైన చర్య : గూడూరి ఎరిక్షన్‌బాబు

● యర్రగొండపాలెంలో రెండో రోజు టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



యర్రగొండపాలెం (చైతన్యరథం) అక్టోబర్ 4: విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చి వైయస్సార్ పేరు పెట్టాలనుకోవడం నీచమైన చర్యని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పుకు నిరసనగా పుల్లల చెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు టీడీపీ శ్రేణులు రెండో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు సంఘీభావం తెలిపారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మన్నే రవీంద్ర, పుల్లల చెరువు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు పులివర్తి నాని ఫిర్యాదు



చిత్తూరు (చైతన్యరథం) అక్టోబర్ 4: పోలింగ్ కేంద్రాల మార్పు, కొన్ని గ్రామాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను తొలగించి దూరపు ప్రాంతాలకు మార్చడంపై చిత్తూరు పార్లమెంటరి అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని తిరుపతి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాలలో పోలింగ్ బూతుల మార్పు, పోలింగ్ కేంద్రాల తొలగింపు చర్య దారుణమన్నారు. కావాలనే అధికారులు కొన్ని గ్రామాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను తొలగించి దూరపు ప్రాంతాలకు మార్చడాన్ని ఆయన ఖండించారు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు నిర్వహించే ఆల్ పార్టీ సమావేశాలకు సంబంధించి ముందస్తు సమాచారం ఇవ్వడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 81 రోజులుగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్

● జగ్గయ్యపేటలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో పేదలకు భోజనం అందజేత



జగ్గయ్యపేట: టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో 81 రోజులుగా జగ్గయ్యపేటలో అన్న క్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతోంది. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే లక్ష్యంగా తాము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని టీడీపీ శ్రేణులు పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో నడుస్తున్న అన్న క్యాంటీన్ నిత్యం కొన్ని వందల మందికి ఆకలి తీర్చుతోందన్నారు. క్యాంటీన్ నిర్వాహణకు పలువురు దాతలు సహకరిస్తున్నారని మంగళవారం పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, మాజీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ నూతలపాటి చెన్నకేశవరావుల జన్మదినం సందర్భంగా భోజనం అందించేందుకు సహకరించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరా రాజగోపాల్ (తాతయ్య), శ్రీరాం సాయి ప్రసాద్, మైనేని రాధ, యలమంచిలి రాఘవ, బొందుల బాలాజీ సింగ్, కట్టల సైదా, కేళి నాగేశ్వరరావు, షేక్ అక్బర్, కొర్రకూటి సైదులు, సర్వేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే అజెండాగా నేటి నుంచి జ్యోతుల నవీన్ పాదయాత్ర



జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 4 : జగన్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ, సామాన్య ప్రజల వెనుక తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకు తాను విజయదశమి నాడు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జోత్యల నవీన్ ప్రకటించారు. తన పాదయాత్రకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంఘీభావం తెలిపి యాత్రను విజయంవతం చేయాలని కోరారు. మొదటి రోజు కిర్లంపూడి మండలం నుంచి పాదయాత్ర మొదలుపెడుతున్నట్లు ఆయన ప్రకటించారు.

## వైసీపీ నేతల ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయి

● శింగనమలలో టీడీపీ నేతపై వైసీపీ నాయకుల దాడి



శింగనమల (చైతన్యరథం) అక్టోబర్ 4 : రాష్ట్రంలో వైసీపీ నేతలు, కార్యకర్తల ఆగడాలు రోజు రోజుకు శృతిమించిపోతున్నాయని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా శింగనమల మండలం చిన్న జలాపురం గ్రామంలో ఉన్న పురాతనమైన పీర్లచావిడి కట్టను జేసీబీతో వైసీపీ నాయకులు కూల్చివేయడాన్ని అడ్డుకున్న టీడీపీ బీసీ సెల్ పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కోయ్యగూర పెద్దన్న అడ్డుకున్నారు. దీంతో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పట్నం నాగేష్ తదితరులు కోయ్యగూర పెద్దన్నపై దాడికి పాల్పడి గాయపరిచారు. విచక్షణారహితంగా దాడికి పాల్పడటంతో పెద్దన్నకు తీవ్ర గాయాలైయ్యాయి. ఆయనను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనను శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పిటీసీ కే.రామలింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పరామర్శించారు. వైసీపీ నాయకుల దాడిని వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్ష

● కురుపాంలో టీడీపీ శ్రేణుల ఆందోళన



కురుపాం(చైతన్యరథం) అక్టోబర్ 4 : ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పును ఖండిస్తూ మంగళవారం నియోజకవర్గంలోని గుమ్మలక్ష్మిపురం మండల కేంద్రంలో టీడీపీ శ్రేణులు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి సంఘీభావం తెలిపారు. వర్సిటీ పేరు మార్పు అత్యంత దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వర్సిటీకి వెంటనే ఎన్టీఆర్ పేరు తిరిగి నియమించాలని డిమాండ్ చేశారు. వర్సిటీ పేరుమార్చి జగన్‌రెడ్డి చారిత్రకమైన తప్పిదం చేశారని, రాబోయే రోజుల్లో తెలుగు ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెబుతారని ఆమె వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నివాళు లర్పించారు. ఈ రిలే నిరాహార దీక్షకు నియోజకవర్గం వ్యాప్తంగా శ్రేణులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలిసి నడుద్దాం... విజయం సాదిద్దాం

● శ్రేణులకు తంగిరాల సౌమ్య పిలుపు

నందిగామ (చైతన్యరథం) అక్టోబర్ 4: సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అన్న నందమూరి తారక రామారావు నినాదంతో కలిసి నడుద్దాం... విజయం సాదిద్దాం అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. మంగళవారం కంచికచర్ల మండలం కీసర గ్రామంలో టీడీపీ శ్రేణులతో కలిసి నూతన పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... పేదవాడి చెమట చుక్క నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే మౌలిక సదుపాయాలను కల్పించడమే ధ్యేయంగా పార్టీ ఉద్భవించిందన్నారు. తెలుగుదేశం పార్టీలోని క్యాడర్ ఉత్సాహం ఆనాడు ఎలా ఉందో ఈనాటికి అలానే ఉందని, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. జగన్‌రెడ్డిప పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైందని, వ్యవస్థలన్ని నిర్వీర్యమైయాయన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీని అన్ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు సూచించారు. కంచికచర్ల టీడీపీ మండల అధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు





పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్చడం నీచమైన చర్య

● వినుకొండలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



వినుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 4 : హెల్త్ యూనివర్సిటీ ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టాలనుకోవడం నీచమైన చర్య అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పుకు నిరసనగా నూజెండ్ల మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీ.వీ ఆంజనేయులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... మహనీయులను గౌరవించుకునే సంస్కృతి జగన్‌రెడ్డికి లేదని ఎప్పుడో ఎన్టీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెడితే ఆ పేరు తొలగించడం ఏవిధమైన నైతిక హక్కు ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయబోచే మెడికల్ కాలేజీలకు వైయస్సార్ పేరు పెట్టుకోవాలని ఆయన హితువు పలికారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన జగన్‌రెడ్డి... తప్పుడు నిర్ణయాలతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి అనుచిత నిర్ణయాలు తీసుకుంటే టిడిపి ప్రజా పోరాటం ద్వారా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి రైతులకు బడేటి చంటి సంఘీభావం

● మహాపాదయాత్రలో పోల్గొన్న పలువురు



తాడేపల్లిగూడెం (చైతన్యరథం) అక్టోబర్ 4 : అమరావతి రైతుల మహా పాదయాత్రకు మంగళవారం ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి సంఘీభావం తెలిపారు. అమరావతి టూ అరసవెల్లి రైతు మహాపాదయాత్ర ప్రస్తుతం తాడేపల్లిగూడెంలో కొనసాగుతున్న నేపథ్యంలో బడేటి చంటి ఈ యాత్రలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా విజయం అమరావతి రైతులదేనని, మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న జగన్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని చంటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ అరుమిల్లి రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి కుట్రలో భాగమే వర్సిటీ పేరు మార్పు

● పలమనేరులో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష



పలమనేరు (చైతన్యరథం) అక్టోబర్ 4 : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ మండల అధ్యక్షులు రంగనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో వి.కోట మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు 4వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, జీవోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చేయడం చేతగాక రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న జగన్... తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అన్నారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరు మార్పు జగన్ కుటిలబుద్ధికి నిదర్శనం

● శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన



శ్రీకాళహస్తి (చైతన్యరథం) అక్టోబర్ 4 : హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు జగన్ కుటిలబుద్ధికి నిదర్శనమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం టీడీపీ శ్రేణులు చేపట్టి రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైద్యారంగానికి ఎంతోసేవ చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా జగన్‌రెడ్డి అబద్దాలు వల్లెవేస్తున్నారని, కనీసం ఆసుపత్రుల నిర్వహణకు నిధులు కూడా విడుదల చేయలేని స్థితిలో ఉన్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వైద్య కళాశాలలు కడుతున్నామన్న ప్రకటించిన జగన్ ప్రభుత్వం ఒక్క ఆస్పత్రి నిర్మాణం ఎందుకు చేపట్టలేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఎన్ని వైద్య కళాశాలలు ఉన్నాయో కూడా జగన్‌కు తెలియదని, కనీస పరిజ్ఞానం లేని వారు కూడా వర్సిటీ పేరు మార్చుతూ నిర్ణయం తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ మూడున్నరేళ్ల పాలనలో అరాచకం రాజ్యమేలుతోందని, ఇష్టారాజ్యంగా నిబంధనలు అతిక్రమిస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని సుధీర్‌రెడ్డి మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అవలంభిస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ పేరు తిరిగి నియమిస్తామని బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడికొండలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష

● రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన తెనాలి శ్రావణ్



తాడికొండ (చైతన్యరథం) అక్టోబర్ 4 : హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ గుంటూరు జిల్లా తాడికొండ మండలంలోని అడ్డరోడ్డులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకేస్తూ జీవోలను దగ్ధం చేశారు. వర్సిటీ పేరు మార్చి జగన్‌రెడ్డి చారిత్రక తప్పిదం చేశారని మండిపడ్డారు. దీక్ష చేపట్టిన వారికి తెనాలి శ్రావణ్‌కుమార్ సాయంత్రం నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైలవరంలో రెచ్చిపోతున్న కృష్ణ ప్రసాద్ మైనింగ్ మాఫియా



మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 4: తనకు తానే స్వయంగా ఆగర్భ శ్రీమంతుడిని అంటూ ప్రకటించుకుని తెల్ల చొక్కా వేసుకుని తిరిగే వసంత కృష్ణ ప్రసాద్‌కు కృష్ణా నదిలో ఉన్న ఇసుకను దోపిడి చేసే హక్కు ఎవరిచ్చారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ మంగళవారం రెడ్డిగూడెం మండలం రంగాపురంలో ఐ-టీడీపీ నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. దీక్ష చేపట్టిన వారికి సాయంత్రం నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. సీబీఐ, ఈడీ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వసంత కృష్ణ ప్రసాద్ గత రెండేళ్లుగా కొండపల్లి అడవిని దోచుకుంటున్నారని, తాజాగా నదిలోని ఇసుకను కూడా దోచుకోవడం మొదలుపెట్టారని అన్నారు. కొండపల్లిలో అక్రమ మైనింగ్, మద్యం షాపులు, పేదలకు అందాల్సిన రేషన్‌ను వసంత, అతని బావమరిది అనుచరులు అక్రమ మార్గాన దోచుకుంటున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో వసంత కృష్ణ ప్రసాద్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పు దుర్మార్గం

● చిలకలూరిపేటలో 3వ రోజు నిరాహార దీక్ష



చిలకలూరిపేట (చైతన్యరథం) అక్టోబర్ 4 : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడాన్ని నిరసిస్తూ టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు, చిలకలూరిపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 3వ రోజుకు చేరింది. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... వైద్య విద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1986లో ఈ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మరణానంతరం ఆయన జ్ఞాపకార్థం 1998లో టీడీపీ ప్రభుత్వం ఈ సంస్థకు ఎన్టీఆర్ పేరు పెట్టారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చడమంటే ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని మంటగలపడమేనని, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చాలని వైఎస్ఆర్‌తో సహా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి ఆలోచన చెయ్యలేదన్నారు. 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయానికి ఇప్పుడు ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం అర్థరహితమని, మూడున్నరేళ్లలో కొత్తగా ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేని జగన్ ప్రభుత్వం ఉన్న వాటికే పేర్లు మార్చడం తప్ప చేసిందేమి లేదన్నారు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీక్ష చేపట్టిన వారికి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి

● సత్తెనపల్లిలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



సత్తెనపల్లి(చైతన్యరథం) అక్టోబర్ 4 : జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదని, నిత్యావసరాల ధలతో పాటు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు ఇలా అన్ని విధాలుగా ధరలు పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామంలో టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తెలియజేసే కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సులగా వెంకట్రావు, దుడ్డ అప్పారావు, వెంకట అప్పారావు, కస్తూరి సుబ్బారావు, కస్తలదాసు యమర్తి శ్రీను, చల్ల శ్రీను, సేనగపుల నరసింహారావు, కనదం వెంకట్రావు, పల్లపాటి పెద్ది రాజు, గణేష్, వెంకట్రావు, తెలుగుయువత షైక్ అల్లభక్షు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

● శ్రేణులకు కోవెలమూడి రవీంద్ర పిలుపు



గుంటూరు(చైతన్యరథం) అక్టోబర్ 4 : వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ప్రభుత్వ వ్యతిరేక పాలనపై ప్రజలకు వివరిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో రవీంద్ర ఆధ్వర్యంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ల అభ్యర్థులు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ సభ్యత్వం నమోదు, ఓటర్ల జాబితా గురించి చర్చించి పలు సూచనలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ పార్టీ సభ్యత్వాలపై ప్రధానంగా దృష్టి సారించాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. పార్టీ సభ్యులకు ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించిన ఏకైక పార్టీ టీడీపీ అని, దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీ పార్టీకె సొంతమన్నారు. ఈనెల 7వ తారీఖున (శుక్రవారం) ఉయ్యూరు శ్రీనివాస్, ఎన్టీఆర్ ఫాన్స్-అమెరికా వారి అధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, దసరా ఉత్సవాల నేపథ్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాక్షస పాలన నుంచి విముక్తి కల్పించు తల్లీ!

● కనిగిరిలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



కనిగిరి (చైతన్యరథం) అక్టోబర్ 4 :ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పు నిర్ణయం తీసుకున్న వైసీపీ ప్రభుత్వ తీరులో మార్పు రావాలని అలాగే లోక కంఠకుడైన మహిషాసురుడిని మర్దించి విముక్తి కల్గించినట్లుగా ఈ రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్గించాలని కోరుతూ కనకదుర్గమ్మ తల్లికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు మొర పెట్టుకుని వేడుకున్నారు. కనిగిరిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్సిటీ పేరును వైసీపీ ప్రభుత్వం కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గత 5రోజులుగా కనిగిరిలో వివిధ రూపాల్లో రోజుకు ఓ మండల నాయకులు పాల్గొని నిరసన దీక్షలు చేస్తున్నారు. 5వ రోజు నిరసనలో భాగంగా పీసీ పల్లి మండల టీడీపీ నాయకులు దీక్షలో కూర్చున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, లోక కంఠకుడైన మహిషాసురుడిని మర్దించి విముక్తి కల్గించినట్లుగా ఈ రాక్షస పాలనకు అంతంపాడి, ప్రజలకు విముక్తి ప్రసాదించాలని అలాగే ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పు నిర్ణయంలో వైసీపీ తీరులో మార్పు రావాలని కోరుతూ పూజలు చేశారు. రిలే నిరాహార దీక్షా శిబిరం వద్ద కనకదుర్గమ్మ తల్లికి టెంకాయలు కొట్టి మొర పెట్టుకుని పూజలు చేశారు. ఈ నిరాహార దీక్షా శిబిరంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్ష విరమింపజేసిన బుద్ధప్రసాద్



అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 4 : హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరే కొనసాగించాలంటూ నాలుగు రోజులుగా అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపిదేవిలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష చేపట్టిన వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.


వైద్య శాఖ మంత్రి గారు
మీ సీయం ఆదేశాలు పాటిస్తూ పేర్లు
తరువాత మార్చొచ్చు, ముందు మీ సొంత ఊరిలో,
మీ శాఖలో ఏమి జరుగుతుందో చూసుకోండి.
మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో
బొడ్డు బదులు
వేలు కోసిన సిబ్బంది
బొడ్డు కోయబోయి.. బిడ్డ వేలు కోశారు!
మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో దారుణం





TABLE 23 : STATE-WISE PRODUCTION OF FOODGRAIN AND MAJOR NON-FOODGRAIN CROPS

(Thousand tonnes)

| State / Union Territory | Year | Rice | Sugar-cane | Raw Jute & Mesta |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 10 | 11 |
| 1. Andhra Pradesh | 2002-03 | 7327.0 | 15387.2 | 613.0 |
| | 2003-04 | 8953.0 | 15070.0 | 470.0 |
| | 2004-05 | 9601.0 | 15739.0 | 458.0 |
| | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | 2015-16 | 7488.7 | 9353.0 | 44.0 |
| | 2016-17 | 7452.4 | 7830.0 | 63.0 |
| | 2017-18 | 8166.2 | 7789.6 | 47.2 |
| | 2018-19 | 8234.7 | 8094.6 | 30.3 |
| | 2019-20 | 8658.9 | 6724.0 | 21.3 |
| | 2020-21 | 7882.9 | 4138.6 | 10.4 |
| | 2021-22 | 7789.2 | 3654.2 | 11.0 |

